# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

సోమవారం 03, జూన్ 2024 పేజీలు - 8


# తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులది



## కలెక్టర్ దాసరి హరిచందన



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఆదివారం పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. స్వతంత్ర సమరయోధులను సన్మానించారు. అనంతరం పోలీస్ సేవా పథకాలను ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదని, అమరుల త్యాగం వెలకట్టలేనిదని జిల్లా ప్రజలకు ఇచ్చిన సందేశంలో కలెక్టర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిపిన మహోద్యమంలో భాగస్వాములై సాధించుకున్న తెలంగాణలో ప్రజలందరూ వారి హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు ,దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు క్లాక్ టవర్ చౌరస్తా లోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ చందనా దీప్తి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అదనపు ఎస్పీ రాములు నాయక్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, ఆర్డిఓ రవి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యం.పి ఓట్ల లెక్కింపు సంసిద్ధం కావాలి

## జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన




**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను వెంటనే పూర్తి చేసి ఓట్ల లెక్కింపుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తితో కలిసి ఆదివారం ఆమె జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు పై జిల్లా అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులతో కో-ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నపల్లి వద్ద సిబ్బంది, ఏజెంట్లు, అభ్యర్థుల వాహనాల పార్కింగ్ గాను తీసుకున్న చర్యలు, పార్కింగ్ నుండి కౌంటింగ్ కేంద్రం వరకు సెటిల్ వాహనాల ద్వారా సిబ్బందిని అలాగే ఏజెంట్లను చేరవేయడం, బందోబస్తు ఏర్పాటు, సిబ్బందికి అలాగే అభ్యర్థులు, వారి ఏజెంట్లకు సౌకర్యాల వంటి అన్నింటిపై సమీక్షించారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎట్టి పరిస్థితులలో వాటర్ బాటిల్లు, టీ, కాఫీ వంటివి అనుమతించబడవని, సెల్ ఫోన్లు ఎలాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు సైతం అనుమతించడం జరగదని, గేటు వద్దే పూర్తిస్థాయిలో తనిఖీ నిర్వహించి వాటాన్నిటిని స్వాధీనం చేసుకొని డిపాజిట్ కేంద్రంలో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. సెక్యూరిటీ ఏర్పాట్లతో పాటు, భోజనము, ఇతర సౌకర్యాలు, ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద అత్యవసర వైద్య సేవలు, తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం వంటివి సరిపోయినంతగా ఏర్పాటు చేయాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం తక్షణమే వరంగల్- ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక కౌంటింగ్ సైతం అక్కడే నిర్వహిస్తున్నందున మున్సిపల్ సిబ్బంది నాలుగు రోజులు నిరంతరం శానిటేషన్ నిర్వహించాలని, ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి డేటా ఎంట్రీ ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్,టి. పూర్ణచంద్ర, డిఎఫ్ఓ రాజశేఖర్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, నల్గొండ ఆర్డిఓ రవి, జిల్లా అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గుట్టలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట పట్టణ, మండల వ్యాప్తంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పార్టీ కార్యాలయాల చెంత అధికారులు, నాయకులు వేర్వేరుగా జెండాలను ఆవిష్కరించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుని నివాళులర్పించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో మాదిగలదే కీలకపాత్ర



చందూరు, మేజర్‌న్యూస్ : మాదిగ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా ముఖ్య కార్యకర్త సమావేశం చందూరు పట్టణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్ మాదిగ హాజరై స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మాదిగలదే కీలకపాత్ర అని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవిని ఉద్దేశించి జాతీయ అంతర్జాతీయ సంస్థలు ప్రచురించాయి. ఒకవైపు విద్యార్థి ఉద్యమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు కాలేజీల విద్యార్థులను తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించే విధంగా ఉద్యమం నడుపుతూనే మరోవైపు తన మాదిగ జాతిని కూడా ఉద్యమంలో కీలక పాత్ర పోషించే విధంగా కృషి చేశాడు అని సుదర్శన్ అన్నారు. అంత గొప్ప ఉద్యమం నడపడంతో పాటు 200 పైగా కేసులు వందల రోజులు జైలు జీవితం అనేక నిర్బంధాలు లాటి దెబ్బలు భరించి తెలంగాణ సాధనలో కేసీఆర్‌కు సమానంగా నిలిచిన డాక్టర్ పిడమర్తి రవికి కాంగ్రెస్ ప్రభుత్వంలో సరైన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 21వ తారీఖున పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మాదిగలకు జనాభా ప్రతిపాదికన 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఏకైక డిమాండ్ తో చందూరులో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ మాదిగ జేఏసీ అధ్యక్షులు బుడిగపాక లక్ష్మణ్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మేడి చంద్ర స్వామి, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు శెట్టిపల్లి చిరంజీవి, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకట్, దేవరకొండ నరేష్, మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు వీరస్వామి, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.


## సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలోని దేవరకొండ డివిజన్, గుడిపల్లి, నకిరేకల్, తిప్పర్తి, నార్కట్‌పల్లి, చిట్యాల, గుర్రంపోడు, మాడ్గులపల్లి, వేములపల్లి, త్రిపురారం, మిర్యాలగూడ టౌన్.

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట స్టాఫర్, సూర్యాపేట టౌన్, మఠంపల్లి, కోదాడ డివిజన్, హుజూర్‌నగర్ రూరల్, నేరేడుచర్ల రూరల్, ఆత్మకూరు (ఎస్).

యాదాద్రిభువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ టౌన్, ఆలేరు, రాజాపేట, మోటకొండూరు, ఆత్మకూరు (ఎం), భువనగిరి టౌన్, భువనగిరి రూరల్ విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

**దోసపాటి సత్యనారాయణ**

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి జెడ్పీ హైస్కూల్ 2009-2010 బ్యాచ్ కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వంగపల్లిలో ఉత్సాహంగా జరిగింది. 15 ఏళ్ల తర్వాత స్కూల్ ప్రాంగణంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆనాడు చేసిన అల్లరి పనులు, కొంటె చేష్టలను గుర్తుచేసుకుని తరించారు. ఆనాటి మధుర స్మృతులను మననం చేసుకుంటూ ప్రస్తుత వారి కుటుంబ విశేషాలను పంచుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన టీచర్లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు పూల నాగయ్య, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, అనురాధ, పద్మినితో పాటు 2009-10 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

**చండూరు :** మండలంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2005-06



పదవ తరగతి బి-సెక్షన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చాలా రోజుల తర్వాత కలిసిన స్నేహితులు స్నేహితురాలు ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ యొక్క జ్ఞాపకాలను పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుపండిట్ గిరిధర్ రావు, ఇంగ్లీష్ ఓ.భాస్కర్ రెడ్డి, మ్యాథ్స్ ప్రభాకర్, గణితం కావేరి, హిందీ పండిట్ శ్రీలక్ష్మి విద్యార్థులు పరమేశ, అశోక్, భాస్కర్, విజయ్ రాజు, రమేష్, వెంకన్న, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ళ వెంకట ఉదయ్ కృష్ణ పార్థివ దేహానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు

## - ఆర్థిక సహాయం చేసిన మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య సీనియర్ నాయకులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కూరెళ్ళ వెంకట ఉదయ్ కృష్ణ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. విషయం బిజెపి నాయకులు కూరెళ్ళ వెంకట ఉదయ్ కృష్ణ పార్థివ దేహానికి నివాళులర్పించినారు అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య రూ.5000 ఆర్థిక సహాయం చేసినారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్ ,బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్,దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య ,పోలే వెంకటేశ్వర్లు,చిలకరాజు దినేష్,అయితగోని రవి,చెన్నగోని స్వామి పాల్గొన్నారు.



# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది.

సూర్య
03-06-2024 సోమవారం

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి యాదగిరిగుట్ట ఆలయ సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా ఆలయ ప్రధాన కార్యాలయం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఆలయ ఈవో భాస్కర్ రావు నిర్వహించారు. పతాక ఆవిష్కరణ తదుపరి యాదాద్రి ఆలయ సన్నిధిలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధిద్దాం, పర్యావరణాన్ని రక్షించుకుందాం, అనే నినాదంతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొండపై



ఆలయ ఈఓ భాస్కర్ రావు, చైర్మన్ నరసింహమూర్తి, ఆలయ అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఆలయ సిబ్బంది ప్లాస్టిక్ నిర్మూలన దిశగా అందరూ సహకరించాలని కోరారు ఆలయ ఈవో అదేవిధంగా ప్రతి నిత్యం భక్తులకు అన్న ప్రసాదం, వితరణ ప్రస్తుతం 600గా ఉంది 1000 మందికి పెంచుతున్నట్లు తెలిపారు. యాదాద్రి ఆలయానికి వచ్చే భక్తులకు సంప్రదాయ దుస్తులను ధరించి దర్శనానికి వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామని అలాగే ప్రతి మంగళవారం యాదగిరిగుట్ట ప్రాంత ప్రజలకు సాంప్రదాయ దుస్తులతో అంతరాలయ దర్శనం సాయంత్రం 5నుంచి 5.30 గంటల వారికు దర్శన సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.



***తుంగతుర్తి :*** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రమణా రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ డి.శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, రైతు సేవ సహకార సంఘం సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపాటి నరసయ్య, లతోపాటు వివిధ కార్యాలయాలలో జెండా ఆవిష్కరణ నిర్వహించినారు.

***హాలియా :*** 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మార్వో జయశ్రీ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు, రాష్ట్ర సాధనకై ఎన్నో పోరాటాలు,మరెన్నో ప్రాణ త్యాగాలు బ్రతుకు కోసం, భాష యాస కోసం.. అలు పెరగక సాగిన సమరంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అంకితం ఇచ్చిన అమరవీరులను స్మరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





***నూతనకల్ :*** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ గౌడ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జుకూరు సైదులు, పిఎసిఎస్ కార్యాల యంలో చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి కీసర ఆశ్రిత, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ రాములు నాయక్, వైద్యశాలలో వైద్యాధికారి రవి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం కరుణా కర్, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి మురళి బాబు, మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికా రులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యా యులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, ఎంపీడీవో సునీత, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, గాడుదుల రజిత లింగరాజు, జానమ్మ, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



***యాదగిరిగుట్ట :*** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఆ తర్వాత పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నా సందర్భంగా ఎన్నో ఏండ్ల కలను సహకారం చేసి, తెలంగాణ రాష్ట్రంన్నీ ఇచ్చిన సోనియా గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాచరికపు నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రజా తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని, అసలైన ప్రస్వామిక తెలంగాణ ఏర్పాటులో ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# దశాబ్ది ఉత్సవాలకుకు తరలివెళ్లిన తెలంగాణ ఉద్యమకారులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు మునుగోడు మండల కేంద్రం నుండి ఉదయం 6 గంటలకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు.నాటి ఉద్యమంలో జెఏసీతో కలిసి మునుగోడు నియోజకవర్గంలో చురుకైన పాత్ర పోషించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ నియోజకవర్గ కన్వీనర్ పోగుల ప్రకాష్, నేతలు ఈదులకంటి కైలాష్, తిరందాస్ శ్రీనివాస్, ఉద్యమకారులు మాల్గ యాదయ్య, మేడి అశోక్‌తో పాటు ఐకెపి ఏపీఎం మహేశ్వర్ రావు, సిసి పాలకూరి అంజయ్య, పెంబల్ల శంకర్, మునుగోడు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, తదితరులు తరలివెళ్లారు.

# అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించడానికి వెళ్లిన మండల ఉద్యమకారులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల కు తుంగతుర్తి నియోజకవర్గం లోని పలు మండలాల నుండి తెలంగాణ ఉద్యమకారులంతా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ప్రభుత్వం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయడంతో అమరవీరుల స్తూపం వద్ద నుండి పరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న వేడుకలను, తెలంగాణ రాష్ట్ర గీతం ఆవిర్భావ అవతరణ సందర్భంగా హైదరాబాదుకు వెళ్లినట్లు మండల తెలంగాణ ఉద్యమకారుడు తీగల మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించామని, ప్రతి ధర్నా రాస్తా రోకోలో రాష్ట్రం నలు మూలల తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకొని అలుపెరగని పోరాటం చేసిన తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించి ఆనాటి నుండి ఈనాటి వరకు ఉద్యమాలు చేసిన సందర్భంగా తెలంగాణను సాధించి పది వసంతాలు పూర్తిచేసుకొని 11వ వసంతంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అవతరణ దినోత్సవాలకు బయలుదేరి వెళుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలంగాణ ఉద్యమకారులతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ఉద్యమకారులు ఉన్నట్లు వారు తెలిపారు. వారిలో జిలకర చంద్రమౌళి, అవిలేని నాగిరెడ్డి, నాయకులు పచ్చిపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని ఆదివారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు.సుమారు గంట పాటు,ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు చేపట్టారు. వేదపండితుల, వేద మంత్రోచ్చారణ చేత,సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. వేసవి సెలవులు కావటంతో భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి యాదాద్రికి తరలివచ్చారు.భక్తులు అధిక సంఖ్యలో రావటంతో ఆలయ పరిసరాలలో సందడి నెలకొంది. ఆలయంలో వివిధ ఆర్జితపూజల్లో.భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 78,59,736.



# ఘణంగా తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు







డిండి, మేజర్‌న్యూస్ ; తెలంగాణ ఆవిఆర్భవ దినోత్సవాల సందర్భంగా ఆదివారం డిండి మండల కేంద్రంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ తిరుపతయ్య, మండల పరిషత్ కార్యలయం వద్ద మండల పరిషత్ అధ్యక్షురాలు మాదవరం సునిత జనార్ధన్ రావు, పోలీస్ స్టేషన్ వద్ద యస్.ఐ. రాజు జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్‌పిపి మాదవరం సునిత జనార్ధన్ రావు, తహసీల్దార్ తిరుపతయ్య, ఎమ్‌పిడిఓ ద్యానియల్‌లు తెలంగాణ ఉత్సవాలను త్యాగదనులలను గూర్చి వివరించారు. అనంతరం పండ్లు మిఠాయిలు పంచిపెట్టారు. అంతకు ముందు ప్రభుత్వ జూనియర్ కాళాశాల వద్ద ప్రిన్సిపాల్ నర్సింహ్మ, బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ పద్మ, వ్యవసాయ కేంద్రం వద్ద ఎఓ నాగేవర్ రావు, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వద్ద డాక్టర్ శైలి, విద్యుత్ కార్యాలయం వద్ద ఎఇ వెంకటేశ్వర్లు, ,సిపిఐ మండల కార్యాలయం వద్ద జిల్లా నాయకులు వెంకటరమణ, బిఆర్‌యస్ కార్యాలయం వద్ద టౌన్ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు, జాతీయ జెండాలను ఎగురవేసి ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిటిసి బి.వెంకటయ్య, కో-ఆప్షన్ మెంబర్ జాంగీర్, సిపిఐ మండల కార్యదర్శి యస్. కనకాచారి, బోల్లే శైలేష్, వెంకటేశ్వర్లు, సాగర్, బిఆర్‌యస్ నాయకులు బి. తిరుపతయ్య, గుర్రం సురేష్, పున్న లింగమయ్య, తదితరులు పాల్గోన్నారు.

**నడిగూడేం :** మండల వ్యాప్తంగా వాడ వాడలా గ్రామ,గ్రామాన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా తహసిల్దార్ కార్యాలయం ఖో తహసిల్దార్ జయ మాలిని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అజయ్ కుమార్, పిఏసిఎస్ కార్యాలయం లో ఛైర్మన్ కొల్లు రామారావు, ప్రభుత్వ వైద్యశాలలో సూపరిన్‌డెంట్ విద్యాసాగర్,విద్యుత్ కార్యాలయంలో ఏఈ సైదా, నడిగూడేం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపిఓ వై.దుర్గా ప్రసాద్, వెటర్నరీ డాక్టర్ అఖిల, ఎన్ఆర్ఇజీయస్ కార్యాలయంలో ఏపిఓ శ్రీనివాసరావు, వెలుగు కార్యాలయంలో ఏపిఎం రామ లక్ష్మీ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ధన విజయలక్ష్మీ, జిపిల్లో పంచాయితీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు,





కళాశాలల్లో ప్రిన్సిపల్స్, జెండా ఆవిష్కరణ లు చేసారు. ఈకార్యక్రమం లో ఎంపిడిఓ సయ్యద్ ఇమామ్, ఎంపిటీసీ లు గుండు శ్రీను,గోలి సునీతా వెంకటేశ్వర్లు, నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్,మాజీ సర్పంచ్ చిల్లంచర్ల శ్రీనివాస్,ఆర్ఐ గోపాల రావు,కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

**మునగాలలో :** మండల వ్యాప్తంగా వాడ వాడలా గ్రామ,గ్రామాన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా తహసిల్దార్ కార్యాలయం ఖో తహసిల్దార్ ఆంజనేయులు,మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ ఎలక బిందు,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వెంకన్న, పంచాయితీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, పాఠశాల ల్లో ప్రధానోపాధ్యాయులు,కళాశాల ల్లో ప్రిన్సిపల్స్, జెండా ఆవిష్కరణలు చేసారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

**నల్గొండ టౌన్ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిజెపి జిల్లా



కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రముఖ కవి సుంకోజువేణుని, ఉద్యమ నాయకులను శాలువాతో సత్కరించిన బిజెపి నాయకులు తదుపరి బిజెపి జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు వారికి ఉద్యమ అభినందనలు అన్నారు. 1969 నుండి తెలంగాణ ఆవిర్భావం కోసం ప్రాణ త్యాగం చేసిన వారికి మా నివాలు అన్నారు. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీ 364 నుండి 400 సీట్లు గెలువబోతున్నాం, తెలంగాణాలో కూడా అత్యధిక సీట్లతో బీజేపీ ఉంటుంది అని అనేక ఛానెల్స్ రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు. మా బీజేపీ నాయకులు, కార్యకర్తలు రిపోర్ట్ ఆధారంగా 9 నుండి 10 సీట్లు గెలువబోతున్నాం అన్నారు. కొన్ని పార్టీలు తెలంగాణ మేమే తెచ్చాం అంటూ కాంగ్రెస్ అంటున్నది అన్నారు. ఈ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు, లాయర్లు, ఉద్యోగులు, రైతులు ప్రజలు పపాల్గొంటే మనకు రాష్ట్రం వచ్చింది. తెలంగాణా బిల్ పాస్ ప్రవేశ పెట్టినప్పుడు కనీసం మద్దతు ఇవ్వని పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. తెలంగాణ ఇచ్చింది మేము తెచ్చింది మేము అని గొప్పలు చెప్పుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు,ఉద్యమం కూడా చేయని పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్టం ఆలస్యంగా ఇవ్వడం వల్ల అనేక మంది ఆత్మహత్య లు బలిదానాలు తీసుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అన్నారు. బీజేపీ సుష్మా స్వరాజ్ తెలంగాణా బిల్లుకు బీజేపీ మద్దతు ఇచ్చింది అన్నారు బీజేపీ కూడా తెలంగాణ ఉద్యమం లో పాలుపంచుకుంది అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ ఉద్యమకారులను ఏ విధంగా వారిని విస్మరించింది అనేది అందరికి తెలిసిన విషయమే అలాగే ప్రజలు వారి మీద వ్యతిరేకత తో కాంగ్రెస్. కి ఓట్లు వేశారు. ఇంతవరకు జాబ్ క్యాలెండర్ లేదు,రైతులకు,విద్యార్థులకు ఏమి చేశారు అనేది మీ అందరికి గుర్తు చేస్తున్న మీ వైఫల్యం ని తప్పు దారి పట్టించడానికి తెలంగాణ గేయం,తెలంగాణా లోగో అని ముందుకు వేశారు అన్నారు. నక్సలైట్లును దగ్గరికి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారు మీకు నచ్చిన వారితో ఈ ప్రక్రియలు చేస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం బీజేపీ పనిచేస్తుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బైపాస్ రోడ్డును కూడా భారతీయ జనతా పార్టీ అన్నారు తెలంగాణ అభివృద్ధి చేసే దిశలో బీజేపీ పనిచేస్తుంది అన్నారు. అన్ని పార్టీలతో మీటింగ్ పెట్టాలి అని అన్నారు. కాకతీయ తోరణం తీయడానికి మేము వ్యతిరేకంగా ఉంటాం అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ బైపాస్ రోడ్డు స్థానిక మంత్రి వారికి సంబందించిన వారికి ఏ రకంగానైనా లబ్ధి చేకూరే విధంగా చెడ్డ ఆలోచనతో అలైన్మెంట్ ని బడాబాబుల వారి భూములు ఎక్కడ ఉన్నాయో అక్కడి నుండి వారికి లబ్ది పొందే విధంగా మార్చుతున్నట్లు తెలుస్తుంది నల్లగొండ ప్రజలు మిమ్మల్ని నమ్మి మీకు అవకాశం ఇస్తే మీరు వారికి ప్రజలను ఇబ్బందులను గురిచేస్తున్నారు. సర్వే చేయకుండా ఇలాంటి రోడ్డు నిర్మాణం చేయడాన్ని మీరు వెంటనే వెనక్కు తీసుకోవాలని కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీ నిర్ణయం ని వెనక్కు తీసుకోవాలని కోరుతున్న అన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బ్లాక్ మార్కెట్, నకిలీ విత్తనాల విక్రయాలు జరుగుతున్నాయని, రైతులకు విత్తనాలు దొరకక చాలా ఇబ్బందులకు గురి అయ్యి కిలోమీటర్లు మేర వారు విత్తనాల కోసం నిలబడుతున్నారు. భారత ప్రధాని పర్ పత్తి విత్తనాల 864 ధర తగ్గిస్తే ఈ ప్రభుత్వం 1300 రూపాయలకు అమ్ముతున్నది,జీలుగు,పచ్చి రొట్టె ధర 34 రూపాయలకు కేంద్రం నిర్ణయిస్తే ఈ ప్రభుత్వం లో 100 రూపాయలకు అమ్ముతున్నారు. ప్రధానమంత్రి పసల్ బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉన్నాం,రైతులకు రుణమాఫీ చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్ర శేఖర్,నూకల వెంకటనారాయణ రెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, కో కన్వీనర్ పిల్లి రామరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి,జిల్లా కార్యదర్శి పాశం శ్రీనివాస్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, గడ్డం మహేష్,ఆదిత్య, నల్లగొండ మండల అద్యక్షుడు బోగరి అనిల్, తిప్పర్తి మండల అద్యక్షుడు పల్లె ప్రకాష్,కౌన్సిలర్ గుర్రం వెంకటేశం, యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ,మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కాశమ్మ,తార,శాంతి స్వరూప్,లోహిత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



**మునుగోడు :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు మునుగోడు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఏం.నరేందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్, ఎంపిడిఓ పూజ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చందా వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ ఎల్లయ్య, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో కవిత, రోడ్లు భవనాలు శాఖ కార్యాలయంలో సహాయక ఇంజనీర్ శిరీష్, ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు రుక్మిణిలు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకొని 11వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఒకరికొకరు శుభాకంక్షలు తెలుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నెలపట్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమణపల్లి సైదులు, కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫిక్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ వెంకట్ రమణ రెడ్డి, ఆర్.ఐ సట్టు నాగరాజు, వ్యవసాయ అధికారి సూదగాని శ్రీనివాస్ గౌడ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు రంగమ్మ, సరస్వతి, ప్రజా ప్రతినిధులు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ



వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ జెండా ఆవిష్కరించారు. తహిసిల్దార్ ఆఫీస్‌లో తహసిల్దార్ విజయకుమార్, ప్రభుత్వ దావకానాలో డాక్టర్ శ్రీదేవి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో పి.శ్రావణ్ కుమారి, వెలుగు కార్యాలయంలో విజయలక్ష్మి, చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ బి.యాదయ్య ,పంచాయతి రాజ్ కార్యాలయంలో ఏ.ఈ. జీవన్ సింగ్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ లావణ్య కుమారి, మాల్ వ్యవసాయ మార్కెట్లో సెక్రెటరీ వినయ్ కుమార్, అదేవిధంగా చింతపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో చింతపల్లిలోని కాలేజీలు, స్కూళ్లలో, ప్రైవేట్ స్కూల్లో, ప్రైవేట్ కాలేజీలలో, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతపల్లిలోని మాతృశ్రీ స్కూల్, కురుమేడులోని సెంట్ మేరీస్, నవోదయ స్కూల్, మాల్ వీటినగర్‌లోని ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్, శాంతినికేతన్ స్కూల్, శ్రీరామ స్కూల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోడకొండ్ల గ్రామపంచాయతీలో సెక్రటరీ పద్మ. జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు, ప్రజాప్రతి నిధులు, స్పెషల్ ఆఫీసర్లు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. వింజమూరు గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ ఆర్. యాదయ్య జండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా వివిధ గ్రామపంచాయతీలలో పంచాయతీ సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. చింతపల్లి మండల ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





# అమరవీరుల త్యాగ ఫలితం.. తెలంగాణ రాష్ట్రం!

## ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ఎండి సుదర్శన్ రెడ్డి






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితంగానే స్వరాష్ట్రం సిద్ధించిందని ఎండీ సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్ని జలమండలిలో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జలమండలి వినియోగదారులకు, ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు, విద్యార్థుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాల్ని గుర్తు చేసుకున్నారు. పదేళ్లుగా తెలంగాణ కొన్ని అంశాల్లో అగ్రస్థానంలో ఉందని, అనేక విషయాల్లో ముందంజ ఉందన్నారు. డ్యూటీ చేయడమంటే.. దేశాన్ని సేవ చేయడమే అని పేర్కొన్నారు. మనం కూడా విధుల్ని సమర్థంగా నిర్వర్తిస్తూ.. ప్రజలకు మరింత మంచి సేవలు అందించేందుకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్ -2 స్వామి, ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘు, సీజీఎంలు, జీఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: గుండ్లపోచంపల్లి లోని ది నైబొర్హుడ్ గేటెడ్ కమ్యూనిటీ లో తెలంగాణ ఆవిర్భావ దినోస్తవంను సందర్భంగా తెలంగాణ తల్లికి పూల మాల వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నైబర్హుడ్ నిర్వహణ కమిటీ సభ్యులు తులసి, జయప్రకాష్, నాగరాజు, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, కాలనీవాసులు, పిల్లలు, పెద్దలు మరియు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ అమరవీరులకులకునివాళి అర్పించి జాతీయగీతం ఆలపించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోందని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల సహకారంతో, అమరుల త్యాగాలతో తెలంగాణ ఏర్పాటు చేసుకున్నామని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీదని, సంపూర్ణ సామాజిక విధానం ద్వారా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు లక్ష్మారెడ్డి, బొబ్బ రంగారావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శివకుమార్, రహమతుల్లా, శ్రీధర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, ఓరుగంటి కృష్ణా గౌడ్, బాలప్ప, ఏర్వ వెంకటరమణ, గుమస్తా మధుసూదన్, శివ, వేణుగోపాల్, టైసన్, కృష్ణమనాయుడు, భూషణం, శ్రీను, జహంగీర్, వెంకటేష్ యాదవ్, నవాజ్, షబ్బీర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటి సమావేశం

### కొత్త బైలాస్ రూపకల్పన - సంజయ్‌కుమార్‌కు బాధ్యతల అప్పగింత

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటి ఎగ్జిక్యూటివ్ సమావేశం ఆదివారం చైర్మన్ కె. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న స్టీరింగ్ కమిటి సభ్యులు కమిటి నిర్ణయం మేరకు కొత్తగా రాయబడిన బైలాస్ ను రూపకల్పన చేసి రిజిష్టర్ చేయించాలని నిర్ణయించారు. దీని నిర్వహణను వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం మాజీ జనరల్ సెక్రటరీ కె. సంజయ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. సంజయ్‌కుమార్‌కు కాలనీ వాసి నర్సింహ్మారాజు సహకారం అందించాలని నిర్ణయించారు. బైలాస్ రిజిస్ట్రర్ అయిన పిదప అట్టి రిజిస్టర్ బైలా ప్రకారం ఎన్నికలు నిర్ణయించుటకు ఏకగ్రీవంగా నిర్ణయించి అట్టి రిజిస్టర్, కొత్త బైలాస్‌మార్పు చేయబడ్డ పుస్తకాలు వారికి అందజేసి ఆదివారం నుంచి స్టీరింగ్ కమిటిని రద్దు చేస్తున్నట్లు స్టీరింగ్ కమిటి చైర్మన్ కె. లక్ష్మయ్య తెలిపారు. సమావేశంలో సభ్యులు కె. శాంతప్ప, నందకుమార్‌పురోహిత్, మహదేవ్ కొంకణి, ఆర్. జగదీష్‌కుమార్, డా. ప్రభాకర్, బి.ఆశోక్‌కుమార్, వి. అనూప్‌కుమార్, ఎన్. అంజన్‌కుమార్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియాను తెలంగాణ జోన్‌ను సందర్శించిన, బిఓఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి .ఆర్ రాజగోపాల్, సిజిఎం ఎస్.బి రాయ్

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి .ఆర్ రాజగోపాల్, సిజిఎం ఎస్.బి రాయ్ తెలంగాణ జోన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సందర్శించారు. ఎఫ్జీఎంఓ హైదరాబాద్ తెలంగాణ జోనల్ కార్యాలయం మార్గదర్శకత్వంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్లో వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. ఎఫ్జిఎంఓ, హైదరాబాద్ తెలంగాణ జోనల్ కార్యాలయంలోని సిబ్బందితో వివిధ సమీక్ష సమావేశాలు జరిగాయి. సిబ్బందితో తన ఇంటరాక్షన్లో, ఈడి పి ఆర్ రాజగోపాల్ పెద్ద లక్ష్యాలను సాధించాలని ఉద్బోధించారు. అతను వివిధ కొత్త పథకాలు ఐటీ,ఎచ్ఆర్ విధానాలలో నవీకరణలను కూడా వివరించాడు. స్థానిక వ్యాపార వర్గాల్లో బ్యాంక్ ఆఫ్ ఇండియా విజిబిలిటీని పెంచేందుకు కృషి చేయాలని సిబ్బందిని ఆయన కోరారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి జోనల్ కార్యాలయంలో ఎమ్ఎస్ ఎంఈ కస్టమర్లతో ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఈడి,పిఆర్ రాజగోపాల్, సీజీఎం శారద భూషణ్ రాయ్, జీ ఏం మనోజ్ కుమార్ శ్రీవాస్తవ జడ్ ఎమ్ శిబా ప్రసాద్ బిస్వాల్ వివిధ పథకాల క్రింద వారి కొత్త వ్యాపార అవసరాల కోసం కాబోయే కస్టమర్లతో ఫలవంతమైన చర్చలు జరిపారు. తర్వాత, లక్డీకాపుల్లోని ఎఫ్టీసీసీఐ లో క్రెడిట్ ఔట్రీచ్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. బ్యాంక్ సిబ్బంది వివిధ ఎస్ఎమ్ఈ బ్యాంక్ యొక్క రిటైల్ ఉత్పత్తుల గురించి కస్టమర్లకు అప్డేట్ చేసారు. ఈ కార్యక్రమంలో,బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైల్, ఎస్ఎమ్ఈ అగ్రి విభాగాల క్రింద 127 కోట్ల మేరకు రుణాలను మంజూరు చేసింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఆర్ రాజగోపాల్ 30 మందికి పైగా వినియోగదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అంతకుముందు మే 31న తెలంగాణలో బ్యాంక్ ఆఫ్ ఇండియా వనరులకు ఎక్కువగా సహకరిస్తున్న తమ డిపాజిట్ కస్టమర్ లతో బ్యాంక్ ఆఫ్ ఇండియా సమావేశం నిర్వహించింది.




ప్రధాన కార్యాలయం నుండి చీఫ్ జనరల్ మేనేజర్ శారద భూషణ్ రాయ్ సమావేశానికి అధ్యక్షత వహించారు. చాలా కాలం నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియాతో అనుబంధించబ డిన 30 కంటే ఎక్కువ అధిక నెట్ వర్త్ కస్టమర్లు ఈ కార్యక్రమంలో సత్కరించారు.ఈ కార్యక్రమం లో జీఎం మనోజ్ కుమార్ శ్రీవాస్తవ, జోనల్ మేనేజర్ శిబా ప్రసాద్ బిస్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఇంటరాక్షన్ సందర్భంగా, సీజీఎం శారద భూషణ్ రాయ్ కస్టమర్లు తమ నిరంతర ప్రోత్సాహానికి ధన్యవాదాలు తెలిపారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్లకు మెరుగైన సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. సిజీఎం శారద భూషణ్ రాయ్ మాట్లాడుతూ, తెలంగాణలో బ్యాంక్ తన శాఖల విస్తరణను ప్రారంభించిందని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కొత్త శాఖలను ప్రారంభించడం ప్రారంభించిందని తెలిపారు. 01 జూన్ నుండి, బ్యాంక్ ఆఫ్ ఇండియా 666 రోజులు - ఛాంపియన్ ఫిక్స్డ డిపాజిట్ అనే కొత్త ఉత్పత్తిని ప్రారంభించింది, ఇది డిపాజిట్లపై 7.30%, 7.95% పి ఎ వరకు చాలా ఆకర్షణీయమైన రాబడిని అందిస్తుంది. సూపర్ సీనియర్ సిటిజన్ల కోసం 666 రోజుల పాటు 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్ మొత్తానికి. బ్యాంక్ ప్రీమియం వడ్డీ రేట్లతో నాన్-కాల్ చేయదగిన డిపాజిట్ పథకాన్ని కూడా ప్రారంభించింది. ఈ పథకం ఒక సంవత్సరం అంతకంటే ఎక్కువ మూడు సంవత్సరాల వ్యవధి వరకు డిపాజిట్ల కోసం. సిజీఎం శారద భూషణ్ రాయ్ ఈ కొత్త సురక్షితమైన పెట్టుబడి పథకాల లో పెట్టుబడి పెట్టవలసిందిగా కస్టమర్లలో ఉన్న సభ్యులను అభ్యర్థించారు.



కాప్రా, మేజర్ న్యూస్.. తెలంగాణ ఆవిర్భావ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా చక్రిపురం కాలనీలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. .ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి.ఉపాధ్యక్షులు డిఎం కొండారెడ్డి .ఎస్ అశోక్ .సంయుక్త కార్యదర్శి ఎన్ జగన్మోహన్ రెడ్డి .జి మురళి.వెంకటేష్ గుప్తా .సలహాదారులు మాన్సింగ్.ఎం వేణుగోపాల్ రెడ్డి.గంగిరెడ్డి.వెంకటడ్డి.నాజీర్.యాకయ్య.జానకిరామ్.భాస్కర్ .భూపాల్ రెడ్డి .రాజు.తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి ఎమ్. పి. గా ఈటల రాజేందర్ గెలువును కోరుతూ ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

ఆల్వాల్, మేజర్ న్యూస్ : బీజేపీ సినీయర్ నాయకులు దండుగుల వెంకటేష్ ఆధ్వర్యంలో తోట ముత్యాలమ్మ దేవాలయంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఆభర్తి బీజేపీ ఈటల రాజేందర్ గెలువును కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రంస్మలో 108కొబ్బరికాయలు కొట్టి బీజేపీ ఆభర్తి గా ఈటల రాజేందర్ భారీ మెజారిటీ తో విజయం సాధించాసలని అమ్మవారిని కోరాసారు. ఈ కార్యక్రమంలో ఈటల రాజేందర్ హసజరై అమ్మ వేసారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మ వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గౌడ్, అజయ్ రెడ్డి, చింతల మాణిక్య రెడ్డి, సుజాత, పద్మిని, తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఈ టలను ఘనంగా సన్మానించారు.





కాప్రా, మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ బస్టాండ్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలలో స్థానిక కార్పోరేటర్ బోంతు శ్రీదేవి పాల్గొని జెండా అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఎందరో మహనీయులు ప్రాణ త్యాగ పలితమే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్,గొపాల్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన ఇంటి వద్ద జాతీయ జెండా, పార్టీ జెండా వేర్వేరుగా ఆవిష్కరించారు. టీడీపీ నాయకులు గుళ్లపల్లి సురేష్, చాపల శ్రీనివాసరావు, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, సజ్జా రామ్మోహన్‌రావు, ఎస్ సహదేవ్, సురేష్, హరినాథ్, బాబా షర్పుద్దీన్, ముత్తవరపు కోటేశ్వరరావు, బొల్లు రామకృష్ణ, మాదాల రాంబాబు, నర్రా రమేష్, బొర్రా హనుమంతరావు, నువ్వుల సుబ్బారావు, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, చారి, ప్రవీణ్, నరసింహారావు పాల్గొన్నారు.



**కోదాడ :** రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వేడుకలను కోదాడ పీఏసీఎస్‌లో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి జెండా ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ బుడిగం నరేష్ కుమార్, సీఈఓ మందా వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

**కోదాడ :** మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మల్లెల రాణి, ఎంపీడీఓ వివి రామచంద్రరావు, జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, పాండురంగన్న, వంగవీటి



రామారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, నూనె సులోచన, నెమ్మాది ప్రకాష్, రానియా, సిబ్బంది పాల్గొన్నారు.

**కోదాడ రూరల్ :** యర్రవరం పీఏసీఎస్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ కె సుభాష్ రెడ్డి, బాదిని శ్రీను, ఆశీర్వాదం, ఎలిశమ్మ, మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, లతీఫ్, మధు, బి సత్యనారాయణ, పి బుచ్చయ్య పాల్గొన్నారు.




**కోదాడ :** రామలక్ష్మీపురంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.




స్పెషల్ ఆఫీసర్ రవి, హనుమంతరావు, మాజీ సర్పంచ్‌లు కన్నారెడ్డి, బ్రహ్మం, కౌలు రైతు సంఘం నాయకుడు అన్నెం పాపిరెడ్డి, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మారెడ్డి, లచ్చయ్య, సాగర్ రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**కోదాడ :** ఎం ఎస్ కళాశాలలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ఉద్యమకారులు రాయపూడి చిన్ని, బంగారు నాగమణి, పందిరి నాగిరెడ్డి, ఎస్ ఎస్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కోదాడ రూరల్ :** కాపుగల్లు పీఏసీఎస్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా




నిర్వహించారు. సొసైటీ చైర్మన్ నంబూరి సూర్యం, ముత్తవరపు వీరయ్య, మల్లెల రోశయ్య, నల్లూరి రమేష్, జిల్లా వెంకటేశ్వర్లు, మల్లెల ఆదినారాయణ, జి వీరబాబు, సులోచన, బి వెంకటేశ్వర్లు, పి అచ్చమ్మ, ఏఈఓ మహేష్, రైతులు పాల్గొన్నారు.



**కోదాడ :** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్, అమరుడు శ్రీకాంతాచారిలకు నివాళులు అర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా జయశంకర్, ఆత్మార్పణం చేసుకున్న శ్రీకాంతాచారి సేవలను గుర్తుచేసుకున్నారు. అమరుల త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదన్నారు.

**కోదాడ :** మునిసిపల్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహిం



చారు. మునిసిపల్ చైర్ ఉమెన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి, మేనేజర్ యాదగిరి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**కోదాడ టౌన్ :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న రాయపూడి వెంకటనారాయణను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాయపూడి వెంకటనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి అయి, 11వ వసంతంలోకి అడుగుపెడుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యమకారులను సన్మానించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. వంటిపులి శ్రీనివాస్, శ్రీనివాస్, లైటింగ్ ప్రసాద్, గౌస్, జగ్గు, గునుగుంట్ల శ్రీను పాల్గొన్నారు.

**కనగల్ :** మండల కేంద్రంలో ఆదివారం 11వ తెలంగాణ అవతరణ దినోత్సవ



వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దారు పద్మ,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కరీంపాష,కనగల్ ఎస్‌ఎచ్‌వో రామకృష్ణ,విద్యుత్ కార్యాలయంలో రాజశేఖరాచారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వరూధిని,పశువైద్య కార్యాలయంలో డాక్టర్ బాబు,స్త్రీ శక్తి భవనంలో మహిళ అధ్యక్షురాలు కొంపల్లి ధనలక్ష్మి, కనగల్, లచ్చుగూడేంలో ఎంపీడీవో తులసీ జయరాం,పీఏసీఎస్‌లో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, కనగల్ జీపీలో కార్యదర్శి ఆశ, ఐబీ కార్యలయంలో డీఈఈ సురేష్ కుమార్, రైతు వేదికలో ఏవో అమరేందర్‌గౌడ్‌లు జెండా ఎగరవేసారు.ఆయా కార్యక్రమంలో జడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్,మాజీ సర్పంచ్ నర్సింగు సునిత కృష్ణయ్య గౌడ్, ఎంఆర్ఐ మర్రి యాదయ్య,అల్తాఫ్ మొహ్మద్, గోవర్ధనాభాయ్, సర్వేయర్ శ్రీనూ, రాములు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** తెలంగాణ సాధించి పదేళ్లు అయిన సందర్భంగా చింతపల్లి మండల




వ్యాప్తంగా ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చింతపల్లి మండల ప్రజలకు ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ ,జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు, మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**హాలియా :** హాలియా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా జాతీయ జెండా పతాక ఆవిష్కరణ మహోత్సవము ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. మహాత్మా గాంధీ గార్ల చిత్రపటానికి పూలమాలవేసి, ఆనంతరం కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కాకునూరి నారాయణ గౌడ్, హాలియా మున్సిపాలిటీ చైర్మన్ ఎడవెల్లి అనుపమ-నరేందర్ రెడ్డి,హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, కుందూరు రాజేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ,స్థానిక కౌన్సిలర్ తక్కలపల్లి సైదులు,ప్రసాద్ నాయక్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోయినీద్దీన్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండు నాయక్,జూపల్లి శ్రీనివాసులు, నేర్మటి వెంకట్ రెడ్డి, గడ్డం రమణయ్య, పోశం శ్రీనివాస్ గౌడ్, చెరుకుపల్లి ముత్యాలు, ఒట్టిగోట్టి శ్రీనివాసులు,మాజీ వార్డ్ నెంబరు మల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవల్లి రంజిత్, కొంగరి రమణయ్య,కరుణాకర్ రెడ్డి, నాగేంద్ర నాయక్,సతీష్, కృష్ణమూర్తి, లింగాల ప్రభాకర్, బదపాక విగ్నేష్, గోవిందు,ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి

నడిగూడేం,మేజర్‌న్యూస్:మండలం లోని నారాయణగూడెం కు చెందిన దేవరం వీరారెడ్డి కి చెందిన రెండు పాడి గేదెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు తెలిపారు. గేదేల విలువ సుమారు 1లక్షా 20 వేలకు పైగా ఉంటుందని అధికారులు స్పందించి నష్ట పరిహారం చెలించాలని కోరారు.

# కార్పొరేట్ స్థాయిలో ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్

## పదవ తరగతిలో 100% ఉత్తీర్ణ సాధించిన పాఠశాల







చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో ఎల్కేజీ నుంచి పదో తరగతి విద్యార్థుల వరకు ఇంగ్లీష్ మీడియంలో అధునాతనంగా డిజిటల్ బోర్డ్ ద్వారా క్లాసులు నిర్వహిస్తున్నట్లు ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్. కాజా నవాజ్ తెలిపారు. గతంలో విద్యార్థులు హైదరాబాద్ వెళ్లేవారని, వేలాది రూపాయల ఖర్చు చేసే వారిని, ది రెయిన్బో రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో అతి తక్కువ ఖర్చుతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్టు వారు తెలిపారు. ఎల్.కె.జి విద్యార్థులకు ఆటపాటలతో పాటు, విద్యార్థులకు వివిధ రకాల ఆటవస్తువులు ఆడుకోవడానికి ఏర్పాటు చేస్తున్నట్టు వారు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్‌తో పాటు ఇంగ్లీష్ లాంగ్వేజ్ మెరుగుపరుచుటకు కృషి చేస్తున్నట్టు వారు తెలిపారు. అనుభవమైన టీచర్లతో విద్యార్థులకు అత్యుత్తమైన విద్యను అందిస్తున్నట్టు వారు తెలిపారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకుల, తల్లిదండ్రుల సహకారంతో స్కూలు అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వారు తెలిపారు. స్కూల్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు డైరెక్టర్ కాజ నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.







# యువత క్రీడా నైపుణ్యతలను సాదించాలి

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి లక్ష్మి తిరుపతినాయక్



డిండి, మేజర్‌న్యూస్ ; యువత ఆదర్శమూర్తుల ఆశయ సాదనలో భాగస్వాములై, తమతమ వ్యక్తిగత ప్రదిభ పాటవాలను పెంపోందించుకోవాలని, యుఖ్యంగా క్రొడలో ప్రతిబను చాటి మన ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రాష్ట్ర కాంగ్రేస్ యువజన కార్యదర్శి, ప్రతాప్ నగర్ మాజి గ్రామ సర్పంచ్ జర్పుల లక్ష్మి తిరుపతి నాయక్ అన్నారు. ఆమే ఆదివారం తెలంగాణ ఆవివార్భవ ఉత్సవాల సందర్బంగా ఎన్‌యస్‌యుఐ ఆద్వర్యంలో నాయకులు పున్న దినేష్ గ్రామ క్రిడాకారులకు క్రికెట్ కిట్లుల అందించిన కార్యక్రమంలో ముఖ్య నాయకులరాలుగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా లక్ష్మితిరుపతినాయక్, ఎన్‌యస్‌యుఐ నాయకులు పున్న దినేష్‌లు మాట్లాడుతు యువత చేడు మార్గాలవెంట వెల్లకుండా, మంచి మార్గాలను ఎంచుఉనే విదంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని , ప్రతి రంగంలో ఆదర్ష మూర్తులుంటారని వారిని స్పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం యువతకు కికెట్ కిట్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువత గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# మరణించిన కుటుంబంనకు ఆర్థిక సహాయం చేసిన గుమ్మల మోహన్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణం 3 వార్డు పాతపల్లెకి చెందిన ఏషమళ్ళ మల్లేష్ వడదెబ్బతో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న 3 వార్డ్ ఇంచార్జి గాలి నాగరాజు విషయం తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి తెలియజేయడంతో వారు తక్షణ ఖర్చుల నిమ్మితం నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి ద్వారా 10000/- పదివేల రూపాయల ఆర్థిక సహాయం అలాగే 3 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గాలి నాగరాజు 5000/- రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేసి వారికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జడ్పీటీసీ సభ్యులు వంగూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుడు ఆనంద్ జన్మదిన వేడుకలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి అనంతరం క్లాక్ టవర్ సెంటర్లో అమరుల స్తూపానికి నివాళులు అర్పించి తెలంగాణ తొలి అమరుడు శ్రీ కాంత చారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, శంకర్ నాయక్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అవతల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ శ్రీకాంత్ చారి ఆశయాలకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉన్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ కౌన్సిలర్లు ,మండల పార్టీ అధ్యక్షులు తదితరులు ఉన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుడు పట్టణ నాలుగో వార్డ్ కౌన్సిలర్ బోగరి ఆనందు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బిజేపీ సీనియర్ నేత కూరెళ్ల వెంకట ఉదయకృష్ణ మృతి పట్ల పలువురు సంతాపం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కోరటీకల్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నేత, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కూరెళ్ల వెంకట ఉదయకృష్ణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. కూరెళ్ల వెంకట ఉదయకృష్ణ మరణం పట్ల పలువురు సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు.



# కాయితి జితేందర్ రెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన పలువ్వరు నాయకులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం వెంకటంపేట మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి దంపతులకు పలువురు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, రాకేష్ తదితరులు ఉన్నారు.